## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అడ్డగూడూర్ జనవరి 22 (ప్రజా కలం ప్రతినిధి ) అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి,గోవిందపురం, గట్టుసింగారం, డి



రేపాక, , చౌళ్లరామారం, గ్రామాలలో రెండవ రోజు కొనసాగిన ప్రజా పాలన గ్రామసభలు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులందరికీ రేషన్ కార్డులు, కు సంబంధించిన సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తెలియజేశారు. డి రేపాక గ్రామంలో అనార్హులను అర్హులుగా గుర్తించారని సభ కొద్దిసేపు రసా బసగా మారింది మండల తహసిల్దారు శేషగిరిరావు కలగజేసుకొని క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అర్హులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమేనని తెలియజేశారు, వివిధ గ్రామాలలో నిర్వహించినటువంటి గ్రామసభలలో ప్రభుత్వ అధికారులు అడ్డగూడూరు స్పెషల్ ఆఫీసర్ కృష్ణ డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఆర్ఐ రాజేష్ పంచాయతీ సెక్రెటరీ మౌనిక ఆయా గ్రామాల ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## గుండెపోటుతో వ్యక్తి మృతి



వలిగొండ జనవరి 22 ప్రజాకలం:మండల కేంద్రానికి చెందిన అవనగంటి ఐలయ్య బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నిర్మించేందుకై చెట్టును కట్ చేసి తొలగిస్తుండగా గుండెపోటుకు గురి కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లగా వెంటనే 108 వాహనంలో తరలిస్తుండగా మృతి చెందడం జరిగిందని నిరుపేద కుటుంబానికి చెందిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కుమారుడు శ్రీరామ్ కోరారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లలలో మరమతుల కారణంగా విద్యుత్ అంతరాయం

మేడ్చల్ జనవరి 22 (ప్రజా కలం ప్రతినిధి) మేడ్చల్ మండలం పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ లో గురువారం రోజు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమతుల పనుల కారణంగా తేదీ:23-01-2025 (గురువారం) ఉదయం 10 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు. విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు విద్యుత్ అంతరాయం కలిగే ప్రాంతాలు 1) 11kv గౌడవెల్లి గ్రామ ఫీడర్, 2) 11 కెవి ఐడిఎ గౌడవెల్లి ఫీడర్, 3) 11 కెవి బాసరగడి ఫీడర్, 4) 11 కెవి ఐడిఎ బాసరగడి ఫీడర్, 5) 11 కెవి సాకేత్ ఫీడర్,6) 11 కెవి అయోధ్య ఫీడర్ ఎజిఎల్ ఇట్టి అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు సహకరించాలని విద్యుత్ అధికారులు తెలిపారు

# పద్మరావుకు బీఆర్ఎస్ నేతల పరామర్శ

## -త్వరగా కోలుకుని ప్రజల్లో ఉంటారన్న రామేశ్వర్ గౌడ్

సికింద్రాబాద్ జనవరి 22 ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ శాసన సభ్యుడు తీగుళ్ల పద్మారావు గౌడ్ ను బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. డెహ్రాడూన్ పర్యటనకు వెల్లిన ఆయన గుండె పోటుకు గురై ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందిన అనంతరం నగరానికి చేరుకున్నారు. పద్మారావు గౌడ్ క్షేమంగా తిరిగి రావాలని కోరిన స్థానికులు,పార్టీ కార్యకర్తలు ఆయన ఇంటికి వచ్చారని తెలుసుకుని పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మోండా మార్కెట్ టకార బస్తీ లోని ఆయన స్వగృహంలో శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను రాజకీయ పార్టీల నేతలు కలిసి పరమర్శించారు. బీ. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆయను పరామర్శించారు. డెహ్రాడూన్ లో పద్మరావు గౌడ్ ఆకస్మికంగా అస్వస్థతకు గురైన తీరు, వైద్యం అందించిన విధానాన్ని కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు.

ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటించాలని, కొన్ని రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని కేటీఆర్ పద్మారావుకు సూచించారు. త్వరగా కొలుకొని తిరిగి అన్నీ కార్యకలాపాలు సాధారణంగా చేపట్టాలని ఆకాంక్షించారు.తీగుళ్ళ రామేశ్వర గౌడ్ ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ పద్మారావు గౌడ్ ఆరోగ్యం మెరుగు పడిందని, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని



పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు కొన్ని రోజుల విశ్రాంతి తీసుకున్న తరువాత తిరిగి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పద్మారావ్ ఇంటికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , పార్లమెంటు సభ్యులు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,మాజీ స్పీకర్, శాసనమండలి విపక్ష నేత మధుసూదనా చారి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ బీ. ఆర్. ఎస్. నేతలు డాక్టర్ దాసోజు శర్వాన్, బాల్క సుమన్ సలీం, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు సామాల హేమ, లింగని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, రాసురి సునీత, కంది శైలజ, మహేశ్వరి, నేతలు జైసింహా, రాజీవ్ సాగర్ లతో పాటు సికింద్రాబాద్, సనత్ నగర్, కంటోన్మెంట్, ముషీరాబాద్, ఉప్పల్, అంబర్ పేట, ఖైరతాబాద్ నియవజవర్గాల నేతలు పద్మారావు గౌడ్ ను పరామర్శించారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

### సన్మానించిన డిపో మేనేజర్ ఉపేందర్

సంగారెడ్డి జనవరి 22 ప్రజాకలం: మర్చిపోయిన ప్రయాణికుల వస్తువులను నిజాయితీ చాటుకున్న కండక్టర్ను సన్మానించినట్టు డిపో మేనేజర్ ఉపేందర్ చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల తేదీ 21 నా బస్సు నెంబర్ TS15UD 6634 సుజాత కండక్టర్ మరియు వీరాస్వామి డ్రైవర్ లింగంపల్లి నుండి సంగారెడ్డి వచ్చే సమయంలో బస్సులో ప్రయాణికులు మర్చిపోయిన బ్యాగును అందులో సుమారు 4 లక్షల విలువగల 5 తులాల( వంకు, రింగు, కమ్మలు 2 జతలు గొలుసు మూడు తులాలు) బంగారం ఉన్నవి. ఇట్టి బ్యాగును డిపో అధికారులకు అందజేశారు ఆ బ్యాగ్ లో ఉన్న బిహెచ్ఎల్ హాస్పటల్ పుస్తకము ఆధారంగా శాంతయ్య 70 సంవత్సరాలు వయసు కంది విలేజ్ వారిని పిలిపించి, వారి వస్తువులను డిపో మేనేజర్ శ్రీ పి ఉపేందర్ ఆధ్వర్యంలో కండక్టర్ సుజాతను సన్మానించి శాంతయ్య వస్తువులను వారికి తిరిగి ఇవ్వడం జరిగింది. శాంతయ్య కుటుంబ సభ్యులు ఆర్టీసీ అధికారులకు మరియు కండక్టర్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.



## రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణలో ప్రజలను అయోమయానికి గురి చేయవద్దు

### -కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

కూకట్ పల్లి, జనవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేని ప్రకటనలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్న అధికారులు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు వార్డ్ ఆఫీస్ కి వెళ్లి పరిశీలించగా అక్కడ ఏ అధికారి లేకపోవడంతో వారికి ఫోన్ చేసి మాట్లాడగా అధికారులు సమాధానం ఇస్తూ ప్రభుత్వం వారికి దరఖాస్తుల స్వీకరణకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈరోజు పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వాణిజ్య మాధ్యమాల్లో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు 21 జనవరి 2025 (మంగళవారం) నుండి 24 జనవరి 2025 (శుక్రవారం) వరకు వారి వారి డివిజన్లోని వార్డ్ ఆఫీసులలో స్వీకరించబడునని ప్రకటించారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలందరూ తమ తమ దరఖాస్తులు ఇవ్వడానికి వార్డ్ ఆఫీస్ కి చేరుకోగా అక్కడ అధికారులు మాత్రం తమకు దరఖాస్తులు స్వీకరించమని



ఎలాంటి సూచనలు అందలేదని ప్రజలను తిప్పి పంపిస్తున్నారు. కాంగ్రెస్ పాలకులకు మరియు అధికారులకు సమన్వయ లోపమా లేకపోతే ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటనలు చేస్తున్నారా, పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి ఆచరణకు ఎటువంటి సంబంధం లేకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు కూడా కేవలం 40 శాతం మాత్రమే ఎంట్రీలు అవడంతో ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతూ అయోమయంలో ఉండగా ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు విషయంలో స్పష్టతలేని ప్రకటనలు చేస్తూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు అని అన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ నోటీస్
32-GSU-24-25-SR.DEE-M-HYB
33-GSU-24-25-SR.DEE-M-HYB
& 35-REV-24-25-SR.DEE-M-HYB
PUB/0061

దిగువ టెండర్లు ముగింపు **తేది:18-02-2025న 15.00** గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Sr.DEE/M/HYB వారు ఇ-టెండర్లు కోరు తున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/ రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించి నప్పటికీ తిరస్కరించబడుతుంది.

**క్ర.సం.1. పని వివరణ:** టెండర్ నెం. 32-GSU-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: 1) GSU/HYB: లిఫ్ట్స్/ఎస్కలేటర్స్ ఏర్పాటు: అమృత్ భారత్లో భాగంగా మేడ్చల్ వద్ద HT/LT పటిష్టపరచుట, సబ్స్టేషన్ ఏర్పాటు. 2)ప్యాసింజర్ అమెనిటీస్క్రింద అమృత్ భారత్ స్టేషన్స్లో భాగంగా MED, KMC వద్ద సబ్స్టేషన్స్కు అంత రాయం లేని పవర్ సప్లై అరేంజిమెంట్స్ ఏర్పాటు. **సుమారు వ్యయం:** రూ. 2,35,27,678.00, **బయానా:** రూ. 2,67,600.00, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 18-02-2025

**క్ర.సం.2. పని వివరణ:** టెండర్ నెం.33-GSU-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: గతి శక్తి:GSU/HYB: లిఫ్ట్స్/ఎస్కలేటర్స్ ఏర్పాటు: అమృత్ భారత్ లో భాగంగా కామారెడ్డి వద్ద HT/LT పటిష్ట పరచుట, సబ్స్టేషన్ ఏర్పాటు. **సుమారు వ్యయం:** రూ.1,89,64,168.00, **బయానా:** రూ.2,44,800.00, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 18-02-2025

**క్ర.సం.3. పని వివరణ:** టెండర్ నెం.35-REV-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: ప్రస్తుతమున్న SCADA సిస్టమ్ SLD నుండి ఇంటిగ్రేట్కు సవరించుట మరియు RTUs నుండి SCADA సర్వర్కు కాన్ఫిగర్ ద్వారా SCADA రీడెవలప్మెంట్. మరియు ప్రస్తుతమున్న పారా మీటర్స్ ఆఫ్ వోల్టేజ్, కరెంట్, KWH, KVH, KVRH, MD, మొదలగునవి, డేటా న్యూ సాఫ్ట్వేర్ సిస్టమ్తో లైన్లో అప్డేటెడ్ చేయుట. **సుమారు వ్యయం:** రూ.34,39,028.00, **బయానా:** రూ .68,800.00 **పూర్తిచేయు కాలం:** 6 నెలలు, **ముగింపు తేది:**18-02-2025

వెబ్సైట్ వివరాలు: **www.ireps.gov.in**

**టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం:** Sr.DEE/M/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071 వారి కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్
A0078

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి


## తిరుమలగిరి,హస్మత్ పెట్ లో కరెంట్ కోతలు

### చెట్ల కొమ్మల తొలగింపు,మేయింటెనెన్స్ కారణాలు

కంటోన్మెంట్ జనవరి 22 ప్రజాకలం

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజికవర్గంలో తాత్కాలికంగా కరెంట్ సఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ అధికారులు తెలిపారు.హస్మత్ పెట్,సత్యసాయి ఎన్ క్లేవ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు తీగల కింద చెట్ల కొమ్మలు తొలగింపుతో కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కారణంగా చిన్న తొకట్ట ప్రాంత పరిసరా ల్లో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంటవరకు అంతరాయం ఉంటుందన్నారు. మహాత్మానగర్, బాపుజీ నగర్, సౌజన్య కాలనీ, సీతరామ్ పురం, జయానగర్ కాలతనీ, శ్రీసాయి రెసిడెన్సీ, ప్రీతి అపార్ట్ మెంట్, కెనరా బ్యాంక్, శ్రీబాలాజీ ఎన్ క్లేవ్, సునైనా టవర్స్ ప్రాంతాల్లో కరెట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరణ ఇచ్చారు. సత్యసాయి ఎన్ క్లేవ్ ఫీడర్ పరిధిలోని తిరుమలగిరి ప్రాంతంలోని సత్యసాయి ఎన్ క్లేవ్, టెక్ కాలనీ, ఇంద్రా నగర్ ,ఎల్బీ నగర్ కాలనీలో మధ్యహానం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ అధికారులు వివరణ ఇచ్చారు.



## విద్యార్థుల చదువుకొరకు తల్లిదండ్రులకు బాధ్యత అవసరం - ప్రిన్సిపాల్ ప్రవీణ



ప్రజాకలం ప్రతినిధి మెదక్ జనవరి 22 : రేగోడు మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ తమ పిల్లల చదువుపై తల్లిదండ్రులు బాధ్యతతో ఉంటే చదువుకున్న విద్యార్థులు విద్యార్థినీలు ప్రతి ఒక్కరు తమ గమ్యాన్ని సాధించవచ్చు అని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతున్న విద్యార్థులు విద్యార్థినిలు పాఠశాలలకు కాలేజీకి వెళ్లి వచ్చిన తర్వాత తమ పిల్లలు చదువుతున్నారా లేదా ఫోన్లు చూస్తున్నారా అని చూడవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన కూడా ఉందని చదువుకున్న వ్యక్తి ఎప్పుడైనా తమ గమ్యాన్ని చేరుకోవచ్చునని 6 తరగతికి నుండి 10 తరగతి వరకు చదువుకున్నందుకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఉన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి - బండి రమేష్



కూకట్ పల్లి, జనవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్ల పై అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానంపై ఆయన బుధవారం స్థానిక నాయకులతో కలిసి బోయినపల్లి డివిజన్లో పర్యటించారు. సర్వే జరిగిన తీరుపై ఆయన దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం అని అన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ కార్యక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కారు ప్రతినిత్యం మానిటరింగ్ చేస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు గాని ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని రమేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో, యాదగిరి, గౌట్టిముక్కల వెంకటేశ్వరరావు, మల్లికార్జున్ యాదవ్ , అంజత్, ముస్తఫా, షహేన్షా, అస్లాం, షఫీ, అఫ్జర్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సాగర్ ముంపు గ్రామం పల్లెపహాడ్ లో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం

### - ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ముంపు గ్రామాలైన వారికి వర్తింపు చేయాలి



గజ్వేల్:22 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు. ప్రజా పాలనలో నాలుగు పథకాలలో మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వారికి మాత్రం ఇందిరమ్మ పథకం, నూతన రేషన్ కార్డ్ కి సంబంధించిన లబ్ధిదారుల లిస్ట్ ను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వారికి వర్తింప చేయాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. ఎంపీవో చందన, ఏపీఎం శ్రీనివాస్, ఐ సి డి సి సూపర్వైజర్ శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌస్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామి, స్పెషల్ ఆఫీసర్ శెంకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ముంపు గ్రామాలైన భూమిలేని వారందరికీ అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతామని తెలిపారు. బుధవారం ప్రజాపాలన దరఖాస్తులు న్యూ రేషన్ కార్డ్, యాడింగ్, స్ప్లిట్టింగ్ మొత్తం 203 దరఖాస్తులు రాగా, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించి దరఖాస్తులు మొత్తం 43 అప్లికేషన్స్ వచ్చినావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నారాయణమ్మ, లక్ష్మి, ఆశ వర్కర్ కృష్ణవేణి, లక్ష్మీ, వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేడు ఆదిభట్ల కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాక

ఇబ్రహీంపట్నం,జనవరి22(ప్రజా కలం)



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో నేడు ఉదయం 10 గంటలకు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రాబోతున్నారని కావున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,పిఎసిఎస్ చైర్మన్ లు,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి కోరారు.

# డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్

మల్కాజిగిరి,జనవరి22, (ప్రజా కలం ప్రతినిధి)

డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి కాలనీ,బాల సరస్వతి నగర్ కాలనీలలో స్థానిక



కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా వేస్తున్న హై టెన్షన్ లేనిపైన అధికారులతో కలిసి ప్రజలకు ఇబ్బంది లేకుండా వేసేలా చూడాలని ప్రణాళిక బద్ధంగా వేయాలని చెప్పారు. నాలా డిసైలటింగ్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త స్వచ్ఛ ఆటోలకి వేసే విధంగా ప్రణాళికతో చెత్తను సేకరించాలని సూచించారు. పాడైపోయిన మ్యాను హెూల్స్లు రిపేరు చేయాలని వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎం ఓ హెచ్ మంజుల, విద్యుత్ శాఖ ఏఈ గోపాల్, ఇంజనీ రింగ్ శాఖ ఏఈ నవీన్,ప్రణయ్,రాములు, రాజేందర్,పిచ్చయ్య,ఆవుల వినోద్,సాయి,రవి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాంతప్ప మహారాజ్ 68 వ ఆరాధన వారోత్సవం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

మెదక్ జనవరి22 ప్రజా కలం ప్రతినిది

రేగోడు మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో శ్రీ సద్గురు శాంతప్ప మహారాజు 68 వ వార్షికోత్సవ మహెూత్సవంలో ముఖ్య అతిథిగా కౌలాస్ మహారాజ్ డాక్టర్ బసవలింగ అవధూత మల్లన్న గట్టు మహారాజ్ దుద్దాల



అంబిక యోగి మహారాజ్ పాల్గొని భక్తులకు భక్తి మార్గంలో నడుచుకునేందుకు పరివచనాలు చెప్పారు మల్లన్న గుట్ట మహారాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవాలని ఒకరికి ఇబ్బంది కలిగిస్తే దేవుడు నీకు కూడా ఇబ్బంది కలిగిస్తాడని ఒకరికి నిందిస్తే దేవుడు నీకు కూడా నిందిస్తాడని కష్టపడిన వ్యక్తి ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటాడని ఎదుటి వ్యక్తులకు ఎప్పుడు నిందించకూడదని చెప్పారు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే గౌ.శ్రీ.చంటి క్రాంతి కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పట్లోళ్ళ జైపాల్ రెడ్డి,వరం మాజీ చైర్మన్ వీరారెడ్డి, విజయ్ కుమార్, రేగోడ్ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్,శివాజీ రావు, గ్రామ యువకులు,భక్తులు తదితరులు పాలొగొన్నారు.

# అయోధ్య రామ ప్రతిష్ట దిన సందర్బంగ హనుమాన్ చాలీసా పారాయణం

మల్కాజిగిరి,జనవరి22, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి సాయిబాబా ట్రస్ట్,ఆనంద్‌బాగ్, సాయిబాబా ఆలయములో బుధ వారం క్రోధి నామ సంవత్సర పుష్య మాసం అయోధ్య రామ ప్రతిష్ట దిన సందర్భంగ హనుమాన్ చాలీసా 108 పర్యాయ పారాయణ మరియు ప్రత్యేక అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతం ఆచరిచినారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ సభ్యులు చైర్మన్ సుభాష్,ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు,ట్రెజరీ రామకృష్ణ,అర్ ఎస్ మూర్తి,మల్లికార్జున్,కమిటీ సభ్యులు నాగమురళి మరియు ఆలయ పూజారి సత్య పండిట్ తదితరులు పాల్గొన్నారు.



# రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామసభలు

## -అర్హుల పేరు జాబితాలో లేకపోవడంతో తీవ్ర అభ్యంతరం.

## -సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని ప్రజల ఆగ్రహం.



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 22.

ప్రజా పాలనలో ప్రభుత్వం చేపట్టబోయే పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహిం చడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ దివ్య, ఏవో నరేష్, ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం తిమ్మక్ పల్లి, అంకిరెడ్డిపల్లి, లింగారెడ్డిపల్లి, రాయపోల్, గొల్లపల్లి, రామారం, బేగంపేట గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నూతన పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులు ఎవరైనా జాబితాలో పేర్లు రాకుంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అంకిరెడ్డిపల్లి, తిమ్మక్ పల్లి, రాయపోల్ మండల కేంద్రం గ్రామసభలలో అధికారులు ప్రకటించిన జాబితాలో నిజమైన అర్హుల పేర్లు రాలేదని అనర్హుల పేర్లు జాబితాలో రావడం పట్ల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో కాలయాపన చేయడం తప్ప పథకాలు అమలు చేసింది లేదని తీవ్రంగా విమర్శించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కుటుంబ సభ్యుల పేర్లు మీద భూమి ఉన్నప్పటికీ మహిళల పేర్లు జాబితాలో రావడం పట్ల గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పథకం భూమిలేని వ్యవసాయ కూలీలకు వర్తిస్తుందని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి 2023 -24 ఆర్థిక సంవత్సరంలో వరుసగా 20 రోజులు ఉపాధి హామీ పనిచేసి ఉండాలని నిబంధన ఉండడంతో చాలా మంది అర్హత కోల్పోయారు. భూమిలేని వారికి చాలామందికి జాబ్ కార్డు లేవని, అలాంటివారు ఉపాధి హామీలో ఎలా పనిచేస్తారని అధికారులు నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్ల రాకపోవడంతో అభ్యంతరం తెలిపారు. రైతు భరోసా పథకంలో ఇప్పటివరకు రుణమాఫీ పూర్తిగా కాలేదని ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో కాకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం జాబితా పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా పాలన దరఖాస్తు, సమగ్ర కుటుంబ సర్వేలో దరఖాస్తున్న నూతన రేషన్ కార్డులు, కొత్తగా పేర్లు చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నవారి పేర్ల జాబితాలో రాకపోవడంతో ప్రజలు నిలదీశారు. ఆత్మీయ భరోసా పథకంలో జాబ్ కార్డు ఉండి 20 రోజుల పని చేసి ఉండాలని నిబంధనలను తొలగించాలని, భూమిలేక జాబ్ కార్డు కలిగి ఉన్న వారికి ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ఆర్ఐ భాను ప్రకాష్, ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లిలో సంవిధాన్ గౌరవ్ అభియాన్

## -మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి



గజ్వేల్: 22 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా బుధవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూర్ పల్లి గ్రామంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి ఆదేశానుసారం బీజేపీ కుకునూరుపల్లి మండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల మండల అధ్యక్షులు ఏలేశ్వరం నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. ప్రధాని మోదీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న గౌరవనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థలు అభివృద్ధిలో పటు పేదలు, అణగారిన వర్గాల, సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగ వర్తమానానికి మరియు భవిష్యత్ కు మార్గదర్శి నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మిచడమే అని అన్నారు,భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి రామ్ నాథ్ కోవింద్ ను మరియు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ద్రౌపది మురుము ను రాష్ట్రపతి చేసి దేశ అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత బిజెపి నరేంద్ర మోదీదని అన్నారు, ఎస్సీ ఎస్టీ బస్తీలలో కళాశాలలో, హాస్టల్, సందర్శనలు చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల బిజెపి నిబద్ధతను యువతకు తెలియజేయాలని అన్నారు. మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకున్న అంబేద్కర్ యొక్క హిందూ కోడ్ బిల్లును ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలమైంది, ఇది ఆయన మంత్రివర్గం నుండి రాజీనామాకు దారితీసింది, కాంగ్రెస్ ప్రభుత్వాలు అంబేద్కర్ చేసిన కృషిని విస్మరించాయి మరియు 1990లో కాంగ్రెసేతర ప్రభుత్వంలో మాత్రమే ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు పాపగౌని సదానంద గౌడ్, రెడ్డమైన నాగరాజ్, దాసరి స్వామి, ఉపాధ్యక్షులు బోనాల రాజు, కూరేల్ల నాగేందర్ రెడ్డి, గట్టు అనిల్ వివిధ మోర్చా అధ్యక్షులు గుర్రాల స్వామి, తుడుం నాగజ్యోతి, డాకురు స్వామి, మండల నాయకులు, కార్యకర్తలు, బుతు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువురాని నేతల మాటలు నమ్మొద్దు...!

## -పథకాల అమలు,- అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## - డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్:22 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )

సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అయితే చదువు రాని నేతల మాటలు నమ్మి రెచ్చిపోవద్దని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆయన మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలు రాగా, పదేండ్ల వ్యవధిలో కెసిఆర్ ను నమ్మి మోసపోయినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేయగా, ఆ డబ్బంతా వారి జేబుల్లోకి వెళ్లిందని తెలిపారు. గజ్వేల్ తో సంబంధంలేని ఇతర ప్రాంతాల నేతలు ఇక్కడ పెత్తనం చేయడంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు. అయితే పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేసే బాధ్యత తనపై ఉందని తెలిపారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుండగా, ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా తదితర పథకాలు అర్హులకు చేర్చనున్నట్లు పేర్కొన్నారు. అలాగే జాబితాలలో లేని పేదలు తిరిగి తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతిక్షణం గజ్వేల్ ప్రజలకు తాను అందుబాటులో ఉండనుండగా, గతంలో జరిగిన తప్పిదాల ఫలితంగానే గజ్వేల్ లోని పేద వర్గాలకు డబల్ బెడ్ రూమ్ లు అందలేదని చెప్పారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పటికీ అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వకపోగా, ఆ తప్పిదాన్ని కొంతమంది సిగ్గులేని నేతలు తమపై నెట్టుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పథకాలను వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.

# సిఎం, మంత్రులు మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీలలో పర్యటించి వారి గోస వినాలి.

## -భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయకపోవడం అన్యాయం

## -బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్:22 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రలు మరియు మాజీ సిఎం కేసిఅర్, మాజి మంత్రి హరీష్ రావు మల్లన్నసాగర్ భూ నిర్వాసిత కాలనీ లలో పర్యటించి వారి గోస వినాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గజ్వేల్ లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఎర్రవల్లి నిర్వాసిత కాలనీలో వివిధ నిర్వాసిత కాలని బాధితులతో సమావేశం అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు దామొదర్, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ లు భూ నిర్వాసిత కాలనీలలో పర్యటించి నిర్వాసితుల బాధలు విని పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. మాజీ సిఎం కేసిఅర్,మాజి మంత్రి హరిష్ రావులు నిర్వాసితుల సమస్యలకు కారకులన్నారు. రాష్ట్రంలో వివిధ సమస్యల పై ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరిష్ రావు నిర్వాసితుల సమస్యల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించక పొవడం దారుణమన్నారు. మల్లన్న సాగర్ లో 5,212 కుటుంబాలలో ఉపాధి హామీ జాబ్ కార్డ్ లు వున్నప్పటికి పనులు చూపలేదన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కు భూములు స్వాధీనం చెసుకొవడంతో భూమిలెని వారుగా మారరన్నారు. ఉపాధి హామి పనులు చూపించక పొవడంతో పని లేక పస్తులు వుండాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. భూములు లేనందున ఉపాధి హామి పనిదినాల షరతును తొలగించి నిర్వాసితులందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చెసి అదుకొవలన్నారు. పెండింగ్ లో వున్న ఒంటరి మహిళలకు, యువజనులకు అర్ అండ్ అర్ ప్యాకేజి ని అమలు చెయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటె 27 నుండి నిర్వాసితుల దీక్షలు జనవరి 26 నాడు భూ నిర్వాసితులకు ఇందిరమ్మ అత్మీయ భరోసా అమలు చేయకుంటె ఈ నెల 27 నుండి ఎర్రవల్లి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన దీక్షలు చెస్తామని డిబిఎఫ్ నేతలు శంకర్, ఎగొండ, వేణులు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టులలో రాష్ట్ర వ్యాప్తంగా భూములు వున్న వారి పేర్లు వస్తుండటం సిగ్గు చెటన్నారు. సర్వం కొల్పోయిన నిర్వసితులకు మాత్రం అత్మీయ భరోసా అమలు చేయకపొవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాసి నాయకులు ముత్యాలమ్మ, లక్ష్మీ, నర్సవ్వ, శివకుమార్, కిషన్, నర్సిములు, అకారం మలయ్య, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



# నేడు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## - హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

వలిగొండ జనవరి 22 ప్రజా కలం:మండలంలోని ఇటీవల నియమించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఛైర్మెన్,డైరక్టర్లు నేడు స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో



ప్రమాణస్వీకారం చేయనున్నట్లు,వలిగొండ నుండి కాటేపెల్లి వరకు 36 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,రోడ్డు భవనాల శాఖ,మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు హాజరవుతున్నారని,తెలిపారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గ్రామసభల ద్వారా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయి

## - యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భూదాన్ పోచంపల్లి: జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి):**

సంక్షేమ పథకాలు లబ్ధి పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ వార్డు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. పట్టణ కేంద్రంలోని బుధవారం జరిగిన వార్డు సభను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉ




ద్దేశించి మాట్లాడారు ఈనెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా పథకాలు దృశ్య ఆయా పథకాల కింద లబ్ధి పొందిన వారి జాబితా సభలో చదివి వినిపించారు . లబ్ధిదారి జాబితాలో పేర్లు రానివారు ఆందోళనకు గురికావాల్సిన అవసరము లేదన్నారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పురపాలిక చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారినీ సునంద, పురపాలిక కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ,ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు ,ఎంపీడీవో భాస్కర్, తడక రమేష్ ,సామ మధుసూదన్ రెడ్డి, మన్నె వెంకట్ రెడ్డి ,సామ మోహన్ రెడ్డి ,సుర్వి వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆందోళన చెందొద్దు, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

## : బీపీ నాయక్

## - గ్రామసభల వద్ద నాయక్ హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు

**బోనకల్ జనవరి 12 (ప్రజాకలం ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రారంభిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే.



పథకాలలో అర్హులందరినీ పారదర్శకంగా ఎంపిక చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామసభలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం ఉందని, అసత్యాలకు, అపార్థాలకు, అపోహలకు తావునివ్వకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై కొందరు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని. ఇలాంటివారు వేరే విషయాల్లో రాజకీయం చేసుకోవాలి కానీ ఏళ్ల తరబడి సొంతింటి కోసం, రేషన్ కార్డుల కోసం, సంక్షేమ పథకాల కోసం ఎన్నో కలలు కంటున్నా పేదల ఆశలపై నీళ్లు చల్లొద్దని హితువు పలికారు. గ్రామసభ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా పేదలకు అందుబాటులో ఉండాలని, వారికి సహాయ సహకారాలు అందించాలని నాయక్ భరోసా ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా సైనికుల ఎక్కడికక్కడ దరఖాస్తుదారులకు సహాయపడాలని కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులందరికీ ఇల్లు ఇస్తుంది ఎవరు అధైర్య పడద్దని భరోసానిచ్చారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైంది

## -ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, జనవరి 22 ( ప్రజా కలం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు మొదలైందని, కాంగ్రెస్ పార్టీ పెడుతున్న గ్రామసభలు తీవ్ర గందరగోళంగా మారాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు యాదగిరిగుట్ట ఈవో భాస్కరరావు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భువనగిరి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ యదగిరిగుట్ట దేవస్థానాన్ని కేసీఆర్ మహాద్భుతంగా అభివృద్ధి చేశారని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు. యాదగిరిగుట్టలో మిగిలిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి నల్లగొండ అంటేనే చైతన్యానికి మారుపేరని, కేసీఆర్ నాయకత్వంలో నల్గొండ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. మిషన్ భగీరథతో నీళ్లు ఇవ్వడం ద్వారా నల్లగొండ జిల్లాలో జీరో ఫ్లోరైడ్ అని పార్లమెంట్ లో ప్రకటించినట్లు చెప్పారు. నల్లగొండ జిల్లాలో కేసీఆర్ చేసిన అద్భుతమన్నారు. మూసీనది కాలుష్యానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని, మూసీ నదిని శుద్ధి చేయాలని కేసీఆర్ నడుం బిగించినట్లు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, 42 వేల కోట్ల రూపాయలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని వెల్లడించారు. ఎస్టీపీ ప్లాంట్ లను ఏర్పాటు చేసింది కేసీఆర్ అని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మూసీని ఏటీఎంగా మార్చుకుని, ప్రక్షాళన పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన అంటూ పేదలను రోడ్డున పడేస్తున్నారని, పేదల ఇల్లు కులుస్తున్నారని, మూసీ ప్రాజెక్టులో ధనాన్ని దోచి, ఢిల్లీకి కప్పం కట్టెల కాంగ్రెసు కుట్ర చేస్తుందన్నారు. రౌడీ మూకలతో కాంగ్రెస్ పార్టీ వాళ్లు భౌతిక దాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ లో 61 లక్షల సభ్యత్వాలు ఉన్న పార్టీ అని, తాము తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు ఎక్కడ తిరగలేరని చెప్పారు. పరిపాలన సౌలభ్యం



కోసం కొత్త జిల్లాల ఏర్పాటు చేశామని, ఉమ్మడి నల్లగొండలో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని, అద్భుతమైన కలెక్టరేట్ లను కట్టామని చెప్పారు. ఆదాయాన్ని పెంచి పేదలకు పంచేలా బీఆర్ఎస్ పాలన సాగిందన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు పెడుతున్న గ్రామ సభలు గందరగోళంగా మారాయని, లబ్ధిదారులకు పథకాలు రాకపోవడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందన్నారు. అన్ని పథకాల్లో కోతలు పెట్టారని, ధాన్యం కొనుగోళ్లలో గోల్ మాల్ చేశారన్నారు. నీటి ప్రాజెక్టు లను మూలకు పడేసారని, నల్లగొండ జిల్లాలో ఎక్కడికక్కడ ప్రాజెక్టు లు నత్తనడక నడుస్తున్నాయని, సాగర్ ను కేఆర్ఎంబీకి అప్పజెప్పారని, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యసంగిలో ఎస్ఆర్ఎస్పీ కింద నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్ళు తుడిచేయాలని కుట్ర చేస్తున్నారని, అది ఎవరి వల్ల సాధ్యం కాదని, రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు వచ్చాయని, కాంగ్రెస్ అంటేనే ప్రజలు భయపడే రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ బోర్డులో కనిపించని ప్రొటోకాల్ నిబంధనలు

## పట్టించుకోని అధికారులు, ఇష్టానుసారంగా ప్రజాప్రతినిధులు

**కంటోన్మెంట్ జనవరి 22 ప్రజాకలం ప్రతినిధి**

కంటోన్మెంట్ నియోజికవర్గంలో ప్రొటోకాల్ అంటే ఏమిటో తెలియదు. తమ ఇష్టానుసారంగా పనులు చేసుకుంటు పోవడమే తప్పా మరొకటి లేదని తెలుస్తుంది. బోర్డు పరిధిలో ఎటువంటి పనులు చేయాలన్నా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇలా కలిసి శంకుస్థాపనలు చేయడం ఆనవాయితీ వస్తుంది. కానీ గత కొద్ది రోజులుగా నియోజిక వర్గంలో ఎక్కడు ఈ పరిస్థితి కనిపించడం లేదు. అన్ని తానై నియోజికవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు కొద్ది మంతి తమ ఇష్టాను రాజ్యంగా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి పనులు చేపట్టినా బోర్డు నామినేటెడ్ సభ్యుడు మాత్రమే పాల్గొంటారు, పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆయా పనులు చేపట్టితే బోర్డు నుండి అధికారులు ఎక్కడా కనిపించడరు. కారణాలు ఏంటో తెలియదు, ఇక అధికారులు సైతం తమకేంపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక బోర్డుకు సీఈఓ గా పనిచేస్తున్న మధుకర్ నాయక్ సైతం ఎక్కడా స్పందించడం లేదు.

ఎవరి పని వారు చేసుకుంటు వెల్లుతున్నారే తప్పా తనకు ఏం తెలియదా? లేకా అవసరం లేదా? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మరోవైపు బోర్డు లో అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే వారు లేకపోవడం ప్రధాన కారణం కాగా, పదోన్నతి కోసం ఎదురు చూస్తున్న సీఈఓ ఎవరు ఏం చేసుకున్నా సరై తన పదోన్నతికి మాత్రం ఎటువంటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే పదేళ్లు నామినేటెడ్ పోస్టులో కొనసాగిన నేత, మరో సారి అవకాశం రావడంతో ఆయన చేతికి బోర్డు పగ్గాలు వచ్చినట్లు ఆకాశంలో విహరిస్తున్నారు. తాను చేసిందే అభివృద్ధి, చెప్పిందే చేస్తు ప్రజల్లో నిలుస్తున్నారు. దీనితో బోర్డులో తన ఆధిపత్యం



మరోసారి సాగేందుకు అవకాశం లేకపోలేదు. మరో రెండేళ్లు ఆయన జోరు కొనసాగనుంది. బోర్డు పరిధిలో మాజీ బోర్డు ఉపాధ్యక్షులు, మాజీ బోర్డు సభ్యులదే పై చేయి అని చెప్పక తప్పదు. ఆయా వార్డుల్లో వారు చేపట్టే పనుల్లో బోర్డు నుండి ఒక్క అధికారి సైతం పాల్గొనరు. వారు చేసే ప్రతిపనికి అధికారులు ఓకే చెప్పడం తప్పా మరోటి లేదు. కారణం వారి మద్య ఉన్న అనుభందమా లేక మరోటా అన్నది మాత్రం అంతుపట్టదు. స్థానిక ప్రజాప్రతినిధి ఫోన్ చేస్తే చాలు.. కళ్లు మూసి తెరిచే లోగా స్థానికంగా ఉన్న సమస్య పరిష్కారం అవుతుంది అంటే ఏ స్థాయిలో వారు కలిసిపోయారో స్పష్టం గా తెలుస్తుంది. ఇటువంటి సమయంలో వారికి ప్రోటోకాల్ ఎందుకు అవసరం ఉంటుంది. బోర్డు సీఈఓ సైతం ఆఫీస్ కార్యాలయం నుంచి బోర్డు పరిధిలో పర్యటించిన సందర్భాలు సైతం వేల్లమీది లెక్కపెట్టవచ్చు. బోర్డుకు అసలు ప్రోటో కాల్ అవసరం లేదని చెప్పకనే చెప్పుతున్నారు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు.

ఇది ఇలాగే కొనసాగితే మాత్రం భవిష్యత్తులో ప్రజలకు తీరని నష్టం వాటిల్లకు తప్పదని రాజకీయ విశ్లేషకులు చెప్పుతున్నారు. ఇప్పటికైనా బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులు మారి ప్రోటోకాల్ ను పూర్తి స్థాయిలో అమలు చేస్తే నిధులు ప్రజలకు దక్కే అవకాశం ఉంది. లేదంటే అంతే సంగతులు.

# ముగియనున్న ప్రజాపాలన దరఖాస్తుల సేవలు

## - జనవరి 25 వరకు గడువు

## - నవంబర్ లో ప్రారంభమైన అప్లికేషన్స్

**కంటోన్మెంట్ జనవరి 22 ప్రజాకలం ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తి చేసుకుంది. అందులో భాగంగా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించారు. తొలుత ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకుంది. దీనితో వారికి ప్రభుత్వం ఇచ్చే లబ్ధీ పొందారు. మరి కొందరికి మాత్రం ఆ పథకాలు అందలేదు. దీనితో ప్రభుత్వం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. దీనితో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆయా కార్యాలయాలకు తరలి వచ్చి వారు దరఖాస్తు చేశారు. కాగా హైదరాబాద్ జిల్లా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన పోర్టల్ ఏర్పాటు చేసిన లబ్దీదారులకు అవకాశం కల్పించారు. దీనితో గృహలక్ష్మి, ఉచిత విద్యుత్తు పథకాల కోసం చేసిన దరాఖస్తుల్లోసవరణలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీనితో బోయినిపల్లిలో ని ఎమ్మార్వో కార్యాలయంకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. మరోవైపు కేవలం ఇక్కడ సవరణలు మాత్రమే చేస్తారని తెలిసిన జనం తీవ్రం నిరాశకు గురయ్యారు. ఇన్నాళ్ల పాటు సేవలు అందించిన ఈ సేవా కేంద్రాన్ని తొలగిస్తున్నట్లు స్థానిక అధికారులు




తెలియజేశారు.

సేవా కేంద్రం గత సంవత్సరం 05 నవంబర్ నుంచి 2025 జనవరి 25 వరకు మాత్రమే ఈ సేవా కేంద్రం కొనసాగుతుంది తెలుస్తుంది. ఆతర్వాత ప్రజలకు ఇక్కడ దరఖాస్తు చేసుకునేందుకు ,లేదా సవరణలు చేసుకునేందుకు అవకాశం ఉండదు. ఇదే విషయాన్ని అధికారులు ప్రజలకు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మల్కాజిగిరి,జనవరి22 ప్రజాకలం ప్రతినిది**

వినాయక నగర్ డివిజన్ కి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం సుమ 60,000/-(వినాయక్ నగర్) ,దివ్య 42,000/-(కాకతీయ నగర్),గణేష్ రావు 18,000/-(వినాయక్ నగర్) రూపాయల,చెక్కులు మంజూరు కాగా బుధవారం శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్ పల్లి క్యాంప్ ఆఫీసులో బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీ.ఎం సంక్షేమ సహాయనిది పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బద్ధం పరశురాం రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, సీనియర్ నాయకులు కరీం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com